ప్రింటర్‌ను అందించిన పూర్వపు విద్యార్థులు

ప్రింటర్‌ను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - కరప

కరప మహిళా జూనియర్ కళాశాలకు 1988 - 1989 బ్యాచ్ 10వ తరగతి పూర్వపు విద్యార్థులు కంప్యూటర్ ప్రింటర్‌ను అందించారు. ఈ మేరకు సోమవారం పూర్వ విద్యార్థులు గంథం సతాష్, మిరియాల నరసింహ రావు, ఉప్పల పాటి రామ్మోహనరావు, సోడిశెట్టి భైరవ మూర్తి, పెద్దిరెడ్డి గోవిందరావు, పాట్నీడి అప్పారావు, మంచాల శ్రీనివాస్, గొర్రెల కామేశ్వరరావు. తదితర మిత్రుల చేతుల మీదుగా ప్రిన్సిపల్ లీలా మనోహర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.రాణి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలపై అలసత్వం

- రాయితీ బరకాలు ఇవ్వని ప్రభుత్వం
- నాలుగున్నరేళ్లుగా పట్టని వైనం
- పంటలను కాపాడుకునేందుకు అవస్థలు
- తప్పని అదనపు భారం

సామర్లకోట, ఎడిబి రోడ్డులో పిండిబస్తాలతో తయారు చేసిన బరకాలపై దాన్యంను ఆరబోసిన రైతులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

తుపాను కారణంగా జిల్లాలో వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. మొన్నటి వరకు వర్షాభావ పరిస్థితులతో నానాపాట్లు పడ్డా రైతన్నలు నేడు పంట చేతికందే చివరి దశలో తుపాను ప్రభావంతో కన్నీటిని మిగిల్చింది. అక్కడక్కడా ఉన్న పంటను ఎలాగైనా దక్కించుకునే పనిలో ప్రస్తుతం రైతులు నిమగ్నమయ్యారు. పొలాల్లో నీరు నిల్వ ఉండిపోగా పంటను మెరక ప్రాంతాలకు తీసుకొచ్చి ఎండబెట్టుకునే పనిలో ఉన్నారు. అయితే రైతులకు ప్రస్తుత దశలో బరకాలు అవసరం చాలా ఎక్కువగా ఉంది. గతంలో ప్రభుత్వం రాయితీపై బరకాలు అందించింది. ప్రస్తుత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రాయితీపై ఇచ్చే బరకాల మాటనే మరచిపోయింది. దీంతో అన్నదాతలకు అదనపు భారం తప్పడం లేదు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఎన్నో చేస్తున్నామని గొప్పలు చెబుతున్న పాలకులు ఆచరణలో రైతుల సమస్యలను విస్మరిస్తున్నారనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

జిల్లాలో 2.6 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరిని సాగు చేయగా ఇప్పటి వరకు 60 శాతం కోతలు పూర్తయ్యాయి. తుపాను ప్రభావంతో మూడు రోజుల పాటు కురిసిన వర్షానికి సుమారు 42 వేల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే వాస్తవ పరిస్థితులను గమనిస్తే నష్టం మరో 40 వేల ఎకరాల్లో ఉంటుందనేది అంచనా. అయితే నిబంధనలు మేరకు ఎకరాకు 33 శాతానికి పైగా నష్టం జరిగితేనే రైతు లకు పరిహా రం అందుతుంది. దీంతో మిగిలి ఉన్న పంటను రైతులు మెరకు ప్రాంతా లకు తీసుకొచ్చి ఎండ బెడుతున్నారు. ధాన్యం రాశుల్లో నీరు చేరడంతో తేమ శాతాన్ని తగ్గించేందుకు నాలుగు రోజులుగా ఆరబెడుతున్నారు. దీంతో బరకాలు అవసరం చాలా ఉంది. ప్రస్తుతం వీటికి డిమాండ్ అధికంగా ఉండడంతో ఒక్కో బరకానికి రూ.150 అద్దె తీసుకుంటున్నారు. ఎకరాకు 4 నుంచి 5 బరకాలు అవసరం ఉంటుండడంతో రైతులకు అదనపు ఖర్చు తడిసి మోపుడవుతుంది. రోజుల తరబడి ఆరబోత చేయాల్సి వస్తుండంతో రూ.2 వేలు నుంచి 3 వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అద్దెలు కాకుండా కొనుగోలు చేయాలంటే ఒక్కో పెద్ద టార్పాలిన్‌కు రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వెచ్చించాల్సి వస్తుంది. ఇంత భారం భరించలేని రైతులు ఎరువుల సంచులున్న బరకాలను రూ.1000 పెట్టి కొనుగోలు చేస్తున్నారు. గతంలో 50 శాతం రాయితీపై ఒక్కక్కరికి 4 టార్పాలిన్లు ప్రభుత్వం అందించేదని, వైసిపి ప్రభుత్వం ఇవ్వడం లేదని రైతులు పేర్కొంటున్నారు. గతంలో ఖరీఫ్‌కు ముందే ఏటా టార్పాలిన్లు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి రాయితీ బరకాలు ఇవ్వాలని కోరుతున్నారు.

జడ్‌పి సిఇఒకు సంతకాలతో కూడిన వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు వీరబాబు,సత్తిరాజు, వెంకటరమణ

విద్యుత్ భారాలను తక్షణమే రద్దు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం విధిస్తున్న విద్యుత్ భారాలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సేకరించిన సుమారు 5 వేల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం జిల్లా కలెక్టరేట్ స్పందన లో జడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డికి సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, సీనియర్ నేత కె.సత్తిరాజు, నగర కమిటీ సభ్యుడు మలక వెంకట రమణలు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగిని పిలిచి విద్యుత్ బిల్లులలో కలుపుతున్న వివిధ రకాల ఛార్జీల గురించి ఆయన అడిగారు. ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ సిఫార్సుల మేరకు ఛార్జీలు వేయడం జరుగుతుందన్నారు. ప్రజల విన్నపాన్ని ప్రభుత్వానికి తెలియచేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కె.సత్తిరాజు మాట్లాడుతూ ప్రయివేటు విద్యుత్ కంపెనీలకు, ఆదానీ వంటి బొగ్గు సప్లై దారులకు మరిన్ని లాభాలు కట్టబెట్టడానికే ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లులలో కలుపుతున్న వివిధ రకాల ఛార్జీలను రద్దు చేయాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ విద్యుత్ లేని మానవ జీవనాన్ని ఊహించలేమన్నారు. మానవ జీవనాన్ని భరోసా కల్పించవలసిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రజల అవసరాన్ని అవకాశంగా తీసుకుని విద్యుత్ ఛార్జీల భారాలు వేయడం సమంజసం కాదన్నారు. విద్యుత్ యూనిట్ ఒక్క రూపాయికే సరఫరా చేయాలని, సామాన్యులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని, రైతులకు వ్యవసాయ రంగానికి పూర్తిగా ఉచిత విద్యుత్ అందించాలని సిపిఎం కోరుతుందన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో సిపిఎం నిర్వహించే ఉద్యమాలకు ప్రజలంతా అండగా నిలబడాలని ఆయన కోరారు.

బెల్ట్ షాపులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - కరప

వేలంగి గ్రామంలో కొప్పుశెట్టివారి పేటలో పంచాయతీ స్థలాల్లో అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని గ్రాడ్యుయేట్ యూత్ నాయకులు యర్రా విక్రమ్, అశోక్‌లు కలెక్టరకు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో అనధికారికంగా మద్యం అమ్మకాలతోపాటు, ఇతర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు స్థానిక విలేకరులకు తెలిపారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన దుకాణాలకు విద్యుత్ మీటర్లు ఇచ్చారని, తక్షణమే అక్రమ కట్టడాలను తొలగించాలని, అలాగే పంచాయతీ ద్వారా సరఫరా చేసే తాగునీరు మురుగునీరుగా వస్తుందని, గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా పంచాయతీ డ్రైనేజీని ఆక్ర మించి దుకాణాలు నిర్మించడం వల్ల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున అక్రమ కట్టడా లను తొలగించడంతోపాటు, మద్యం బెల్ట్ షాపులను ఎత్తివేయాలని కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు.

కిడ్నీ బాధితునికి శివన్నారాయణ సాయం

బాధితునికి నగదును అందిస్తున్న కుడిపూడి

ప్రజాశక్తి - తాళ్లరేవు

రెండు కిడ్నీలు దెబ్బ తినడంతో జీవనోపాధి కోల్పోయిన ఒక కార్మికుని కుటుంబానికి ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ ఆర్థిక సాయం అందచేశారు. మండలంలోని కోరంగి పంచాయతీ సీతారామపురం కాలనీకి చెందిన విత్తనాల వెంకటేశ్వరరావు తాపీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇతనికి భార్య సత్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. గత కొంతకాలంగా రెండు కిడ్నీలు పని చేయకపోవడంతో వార్డు సభ్యులు కడలి శ్రీను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ కుటుంబానికి రూ.10వేలు నగదు సాయాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కడలి శ్రీను, నరాల హేమ సుందర్, శివన్నారాయణ తనయుడు కుడుపూడి శ్రీనివాస్, పితాని బాల వెంకటరమణ, గెద్దాడ బూరియ్య, పెసింగి తాతాజీ వర్మ, తదితరులు పాల్గొన్నారు

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం


ఇఒకు చెక్కును అందిస్తున్న సీతాదేవి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

భీమేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి కాదా.సీతాదేవి అనే భక్తురాలు లక్ష రూపాయలు విరాళం అందించారు. కార్తీక సోమవారం ఆమె ఆలయాన్ని సందర్శించి ఆలయ ఇఒ తలాటం వెంకట సూర్యనారాయణకు విరాళం అందించారు. స్వామి వారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటాలను దాత సీతాదేవికి అందించారు. ఆలయ అర్చకులు దాతకు వేద ఆశీస్సులు అందించారు.

నిరాశజనకంగా దిగుబడులు

ప్రజాశక్తి - కాజులూరు

తుపాన్ నేపథ్యంలో వరి పంట దిగుబడి నిరాశజనంగా ఉన్నాయని కాకినాడ ప్రణాళిక కార్యాలయ గణాంక అధికారిణి కె.శ్యామల అన్నారు. సోమవారం మండలం లోని మంజేరు, శీల గ్రామాల్లో వరి పంట కోత ప్రయోగాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తుపానుకు ముందు పంటకోత ప్రయోగం చేయగా మంజేరు, శీల గ్రామాల్లో సుమారు 32 నుంచి 35 బస్తాల దిగుబడులు వచ్చాయని, అయితే తుపాను అనంతరం పంట కోత ప్రయోగం చేయగా మంజేరులో 15 బస్తాలు, శీలలో 4 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చినట్లు తెలిపారు. నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.సత్యనారాయణ, ఎం.రామకృష్ణ, రైతులు వి.వెంకటేశ్వరరావు, పి.సత్తిబాబు, యాళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

16, 17 తేదీల్లో గంధోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కబాడీ వీధిలోని జండా జంక్షన్ వద్ద ఈనెల 16, 17 తేదీల్లో హజరత్ మహబూబ్ సుబహాని జెండా గంధోత్సవం నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు సయ్యద్ జానీ ఓ ప్రకటనలో తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ బీబీ అమీనా, అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎస్ఎ ఖాదర్ పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజు ఖురాన్ ఖానీ ప్రార్థనల అనంతరం పట్టణంలో గంధోత్సవం ఊరేగింపు జరుగుతుందన్నారు. రెండవ రోజు సాయంత్రం పేదలకు వస్త్ర దానం, రాత్రికి విందు నిర్వహిస్తామని చెప్పారు.

అన్నా క్యాంటీన్లు కొనసాగిస్తాం

- యువగళంలో టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్
- 3 వేల కిలోమీటర్లు మైలురాయిని చేరుకున్న పాదయాత్ర

కుటుంబ సభ్యులు, నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్న నారా లోకేష్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారానికి 3 వేల కిలోమీటర్ల మైలు రాయిని చేరుకుంది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా అన్నా క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తామని లోకేష్ హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. తేటగుంట విడిది కేంద్రం నుంచి 219 వ రోజు యువగళం పాద యాత్ర ప్రారంభమైంది. 3 వేల కిలోమీటర్లు పూర్తి అయినందున గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద లోకేష్ పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, చిన్నల్లుడు భరత్, లోకేష్ కుమారుడు దేవాన్ష్, భార్య బ్రాహ్మణి పాల్గొన్నారు.

తేటగుంట పద్మనాభ ఫంక్షన్ హాలు వద్ద ఆర్‌ఎంపి డాక్టర్లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వైద్య, ఆరోగ్యరంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. తాము ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి ఆర్‌ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చామవరం గేటు వద్ద కోటనందూరు మండల ప్రజలు ఆయన్ని కలిశారు. సమస్యలను విన్నవించారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఇరిగేషన్ రంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. కొత్తప్రాజెక్టుల మాట ఎలా ఉన్నా ఉన్న ప్రాజెక్టులకు గ్రీజు కూడా పెట్టని పరిస్థితి దాపురించిందన్నారు. టిడిపి అధికారంలోకొచ్చాక తాండవ రిజర్వాయర్‌కు మరమ్మతులు నిర్వహించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పలువురు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఎస్.అన్న వరం సాయి వేదిక వద్ద కాపు సామాజికవర్గం ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి సమా వేశంలో లోకేశ్ మాట్లాడారు. జగన్ కాపులను నమ్మించి ద్రోహం చేశారన్నారు. కాపు కార్పొ రేషన్‌కు ఒక రూపాయి కూడా కేటాయించలేదన్నారు. మంత్రి రాజా అక్రమాలు మితిమీరాయని, అక్రమాలు, అవి నీతిపై విచారణ జరిపి వడ్డీతో సహా మంత్రితో కట్టిస్తామని తెలిపారు. అధికారంలోకొచ్చిన వెంటనే విదేశీ విద్య పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ రంగ కార్మికులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అవినీతిదాహం కారణంగా నిర్మాణరంగం కుప్ప కూలిందన్నారు. బినామీ కంపెనీలతో ఇసుకను దోచేసి పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకోవడంతో రాష్ట్రంలోని 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి సుమారు రూ.3వేల కోట్లు దారి మళ్లించి అన్యాయం చేశారన్నారు.

పాదయాత్ర మధ్యలో దళిత నాయకులతో మాట్లాడుతూ వైసిపి హయాంలో దళిత మహిళలపై అత్యాచారాల్లో ఎపి మొదటి స్థానంలో ఉందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి దళితవాడల్లో అభివృద్ధికి మంగళం పాడారని విమర్శించారు. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌సి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు.

జిల్లాలో ముగిసిన యువగళం పాదయాత్ర

యువగళం పాదయాత్ర సోమవారం సాయంత్రానికి జిల్లాలో పూర్తయింది. తాండవ బ్రిడ్జి మీదుగా విశాఖ జిల్లా పాయకరావుపేటలోకి ప్రవేశం చింది. అక్కడ లోకేశ్‌కు అనకాపల్లి జిల్లా టీడీపీ నాయ కులు ఘనంగా స్వాగతం పలికారు. పాయకరావుపేట ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత నేతృత్వంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయగోదావరి జిల్లాల సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు కెఎస్ జవహర్, నిమ్మకాయల చినరాజప్ప, సానా సతీష్ బాబు, హరీష్ మాథుర్, జ్యోతుల నవీన్, జ్యోతుల నెహ్రూ, కొండబాబు, యనమల దివ్య, ఆదిరెడ్డి వాసు, బొడ్డు వెంకటరమణ, అయితాబత్తుల ఆనందరావు తదితరులు వీడ్కోలు పలికారు.

సంకల్ప యాత్ర విజయవంతానికి పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీలలిత

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఈనెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సామర్లకోట మండలంలో జరుగనున్న "విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు విజయవంతం చేయాలని ఎంపిడిఒ డి.శ్రీలలిత పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులు, కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆయా పథకాలపై ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకోవాల్సివుందన్నారు. కావున ప్రజలకు ముందుగానే ఆయా పథకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనేలా అధికారులు, పంచాయితీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల విస్తరణాధికారి కె.హరికృష్ణ, సత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌కు ఫెలోషిప్ అవార్డు ప్రధానం

అవార్డును అందుకుంటున్న రాజేష్

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేలంగి గ్రామానికి చెందిన సవిలే రాజేష్ సోమవారం ఢిల్లీలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. గత 15 సంవత్సరాలుగా అంబేద్కర్ భావజాలాన్ని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన కృషి చేస్తున్నారు. రచయితగా చిన్న ప్రయత్నం, దళిత చైతన్య దీపికలు, కూలి ఉద్యమ నిర్మాత సాపే అప్పలస్వామి వంటి రచనలు ఆయనకు ఎంతో పేరు ప్రతిష్టలను తెచ్చిపెట్టాయి. ఈ రచనలు చేసినందుకు హైదరాబాద్ రవీంద్రభారతలో విశ్వ కళా మండలి ట్రూ ఇండియన్ అనే అవార్డును ప్రధానం చేశారు. యానం గ్రామవాసి రచయిత, ప్రముఖ జర్నలిస్ట్, పునుగుమట్ల విష్ణుమూర్తి అవార్డు ప్రధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరప మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు చిన్న వెంకటేశ్వరరావు, మాతా అప్పారావు, సాదే వీరరాఘవులు, రాంప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.

కార్టూ'నిజం'



నీకంతగా.. దురదగా వుంటే.. వేరే హాస్పిటల్ కెళ్లాల్సింది...!!

36 గంటల ధర్నాను జయప్రదం చేయండి

జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం వద్ద గోడపత్రికను ఆవిష్కరించిన యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఈ నెల 14 15 తేదీల్లో కాకినాడ కలెక్టరేట్ వద్ద జరుగుతున్న ఆశా వర్కర్ల 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని జిల్లావ్యాప్తంగా సోమవారం గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. **కాకినాడ** 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆశావర్కర్లు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేసిన ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవులు ఆశా వర్కర్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ నెల 14, 15 తేదీల్లో చేపడుతున్న 36 గంటల ధర్నాలో జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశావర్కర్లు పాల్గొని జయప్రయతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు భారతి, మలకా నాగలక్ష్మి, చెక్కల వేణి, పచ్చిపాల గమ్య, దండుప్రోలు జ్యోతి, తలుపులమ్మ దేవి, భవాని, కుమారి, ఉమా తదితరులు పాల్గొన్నారు. **గండేపల్లి** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14, 15 తేదీల్లో కాకినాడ కలెక్టరేట్ వద్ద జరుగుతున్న 36 గంటల దీక్షను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల ఆశా వర్కర్ల సమావేశం నొక్కు లలిత అధ్యక్షతన జరిగింది. ఈ సమవేశంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ మరియు మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ సమావేశంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు శాంతి, భాగ్యం, వెంకటలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని కాండ్రకోట పిహెచ్‌సి వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నర్ల ఈశ్వరి ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 14 , 15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో జరిగే 36 గంటల ధర్నాను జయప్రం చేయాలని ఆశా వర్కర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి.వరలక్ష్మి, బి.జలమణి, పి.సలోమణి, పి.లావణ్య, ఎన్.విజయ, కె.రమాదేవి, ఎన్.కుమారి, ఎస్.శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి సిఎంగా జగనే రావాలి

వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ చంటిబాబు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

పేదరికం రూపుమాపాలంటే మరోసారి సిఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావాలని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని రాజపూడి గ్రామంలో గ్రామ సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సోమవారం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద అభివృద్ధి పథకాల బోర్డ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదరికం రూపుమాపాలంటే మరోమారు జగన్మోహన్ రెడ్డిని సిఎంను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వసంత్ కుమార్, వైసిపి నాయకులు ఒమ్మి రఘురాం, కరుటూరి వీర్రాజు, జనపరెడ్డి బాబు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గుంటూరు నుంచి అన్నవరం వెళ్తున్న టెంపో వాహనం అదుపుతప్పి ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది.

పంటను ధ్వంసం చేసిన 34 మందిపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

కోర్టు ఆదేశాలను ధిక్కరించి ఇద్దరు రైతుల పంటలను ధ్వంసం చేసిన 34 మందిపైన కేసు నమోదు చేశామని ఎసెపి కె.సతీష్‌కుమార్ తెలిపారు. మండలంలోని భీమోలులో ఆదివారం కొంత మంది పంటలను ధ్వంసం చేసిన విషయం విదితమే. యజమానుల ఫిర్యాదు మేరకు పంట ధ్వంసానికి పాల్పడిన 34మందిపై కేసులు నమోదు చేశామన్నారు. రూ.5లక్షలు నష్టం వాటిల్లినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.

25న రాష్ట్ర స్థాయి పాటల పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 25న సూర్యకళా మందిర్‌లో ఘంటసాల జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు స్మారక కళావేదిక వ్యవస్థాపక కార్యదర్శి పంపన దయానందబాబు తెలిపారు. వేదిక అధ్యక్షులు కర్రి అచ్చుత రామారెడ్డి అధ్యక్షతన సోమవారం స్థానిక పెన్షనేర్స్ అసోసియేషన్ బిల్డింగ్ వద్ద పాలక మండలి సభ్యులు, ఘంటసాల కళా పీఠం సభ్యులతో సమావేశం జరిగింది. దయానందబాబు మాట్లాడుతూ 25వ తేదీన సంస్థ నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. సంస్థలో సభ్యుల నమోదు, సంస్థ భవన నిర్మాణానికి స్థల సేకరణ, సంస్థ చేపట్టిన సర్ అర్థర్ కాటన్ దొర విగ్రహ ప్రతిష్టాపన అంశాలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షులు కర్రి భామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌వివిఎస్ఎన్.మూర్తి, సభ్యులు కె.సత్యమూర్తి, మార్ని జానకి రామ చౌదరి మాట్లాడుతూ ఈ పోటీలను విజయవంతం చేయడానికి అవసరమైన సలహాలను ఇచ్చారు. సభ్యులు టివివిఎస్ఎన్.రెడ్డి, ఎస్‌వి.రమణ, కరకా రాజబాబు, ఎం.రామకృష్ణ, పి.వెంకటేశ్వర రావు, ఎన్.కృష్ణకాంత్, పి.శ్రీనివాస్, సిహెచ్.కృష్ణవేణి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ మాతృభాషలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. సోమవారం ప్రసిద్ధ జాతీయ కవి సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా భాష ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య భారతి దేశానికి సాహిత్యానికి చేసిన కృషి, ఆయన రచనలు గురించి వివరించారు. విద్యార్థులచే తమిళం, ఒరియా, హిందీ, తెలుగు, మలయాళం, కన్నడ తదితర పదాలను, సామెతలను చదివించారు. 22 జాతీయ భాషల ప్రదర్శన చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు బి.శ్రీ లక్ష్మి, పిఎఎస్.లక్ష్మి, జి.బేబీరాణి, కె.శ్రీనివాస్, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకూ సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్థికపరమైన, కోర్టు సంబంధ అంశాలు మినహా మిగిలిన సమస్యలను ఎప్పటికప్పుడు నిర్దేశించిన వ్యవధిలో పరిష్కరించాలన్నారు. గత నవంబర్ నెలలో 40 ఫిర్యాదులు రాగా, వాటిలో 27 ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించామన్నారు. మిగిలిన సమస్యలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఏమాత్రం ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

న్యాయవృత్తికి గొప్ప విలువ

ప్రజాశక్తి - కాకినాడ

న్యాయవాద వృత్తికి సమాజంలో గొప్ప విలువ ఉందని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. వైఎస్ఆర్ లా నేస్తం పథకంలో జూనియర్ న్యాయవాదులకు సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం బటన్ నొక్కి ఆర్థిక సాయాన్ని వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్‌లో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీతో కలిసి జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ చట్టాలను అవగాహన చేసుకుంటూ సమాజానికి మేలు చేయాలన్నారు. జిల్లాలో 97 మంది జూనియర్ లాయర్లకు రూ.29.10 లక్షల నగదును లా నేస్తం పథకం కింద ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. లా విద్యను అభ్యసించిన తదుపరి మూడేళ్ల వరకు ప్రతి నెల రూ.5 వేల నగదును లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. లాయర్లు మానవత దృక్పథంతో ముందుకు సాగాలన్నారు.

ఘనంగా జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం

విద్యార్థినికి ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - కాకినాడ

ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిబిపిఎల్.నాయుడు మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకోవాలని, పరిశోధన రంగంలో ఉత్తమ స్థితిని పొందాలని సూచించారు. ఈ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించారు. రసాయన శాస్త్ర సీనియర్ ఉపన్యాసకులు ఐవిఎస్.సుబ్రహ్మణ్యం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రోటాన్ ఐసోటోప్ అనునాదం, అనువర్తనాలను విద్యార్థులకు వివరించారు. ప్రయోగశాలలో విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మహర్షి సాగర్ మాట్లాడుతూ జీవితంలో కెమిస్ట్రీ ఒక అంతర్భాగమని, కెమిస్ట్రీ ఆధారంగా వ్యక్తిత్వ వికాసాన్ని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆర్టికల్ ప్రిపరేషన్, ప్రాజెక్టు ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కెమిస్ట్రీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పిజి కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, కెమిస్ట్రీ విభాగాధిపతి కె.సురేష్ కుమార్, అధ్యాపకులు వి.సోమేశ్వరరావు, నాగు, వీరబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎముకల సాంద్రతపై ఉచిత వైద్య పరీక్షలు

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు మహోన్నత్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట విజన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఎముకల సాంద్రత, నరాల పనితీరుపై ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సామర్లకోట అన్నపూర్ణ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 300 మంది వైద్య సేవలను అందుకున్నారు. ఈ సందర్భంగా విజన్ ఆసుపత్రి ఎండి డాక్టర్ మహోన్నత్ మాట్లాడుతూ ఎంతో అరుదుగా నిర్వహించే ఎముకల సాంద్రత పరీక్షల శిబిరాలను ప్రజలు ఉపయోగించుకుని రూ.12 వేలు విలువ గల పరీక్షలను ఉచితంగా అందించినట్లు చెప్పారు. ఈ శిబిరంలో దృష్టి ఐకేర్ ఎండి డాక్టర్ మాధురి, డాక్టర్ రవి, సాంకేతిక నిపుణులు, ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలందించారు. .

యానాం వార్తలు

లేబర్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్

నూతన వేతన ఒప్పందం అమలు చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం రైస్ మిల్ కార్మికులకు నూతన వేతన ఒప్పందం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్‌ను సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్ల కాలపరిమితితో చేసుకున్న ఒప్పందం ఈ నెల ఒకటో తేదీతో ముగిసిపోయిందని తెలిపారు. నూతన వేతన ఒప్పందం చేయాలని యాజమాన్యంను కోరి 25 రోజులు గడిచినా స్పందించడం లేదన్నారు. యానాంలో కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ఏ ఒక్క పరిశ్రమలోనూ కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పరిశ్రమలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, స్థానికులకు ఉపాధి కల్పించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. తమ వినతిపై అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే యాజమాన్యానికి, కార్మికులకు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సలాది నాగబాబు, త్రికోటి శీను, దాసరి రాజు, కొప్పిశెట్టి సూరిబాబు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, యాళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య భారతీయార్ జయంతి

ప్రజాశక్తి - యానాం

మహాకవి సుబ్రహ్మణ్య భారతీయార్ జయంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, పిడబ్ల్యుడి ఎఇ కాళ్ల నాగరాజు, ఎస్‌పి రఘునాయగం, సిఐ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు పరిహారం అందించాలి

రైతులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న సుబ్బరాజు, తదితరులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

నీట మునిగిన పంట పొలాల్లో ప్రతి ఎకరాకు ప్రభుత్వం పరిహారం అందించాలని టిడిపి బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండలంలోని పటవల ప్రాంతంలో నీట మునిగిన పంట పొలాలను సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దాట్ల సుబ్బరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, తెలుగు రైతు నాయకులు ప్రభాకర్, నాగిడి నాగేశ్వరరావు, స్వామి నాయుడు, ఉంగరాల బూరిబాబు దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ అరుగాలం పండించిన రైతన్నలు కనీసం పెట్టుబడి రాక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే ప్రతి ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కాశి, వాడ్రేవు వీరబాబు, టేకుమూడి లక్ష్మణరావు, వెలుగుబంటి గోవిందు, భజన దొరబాబు, అప్పన్న పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు సామూహిక సెలవు

సామూహిక సెలవులు పెట్టిన సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి - కరప

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర పిలుపు మేరకు విజయవాడలో సోమవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో మండలంలోని ఎంఆర్‌సి, సిఆర్‌పిఎస్, కప్యూటర్ ఆపరేటర్, ఎంఎల్ఎస్ కోఆర్డినేటర్, అకౌంటెంట్, మెస్సంజర్ విభాగాలకు చెందిన వీరంతా సామూహిక సెలవు పెట్టారు. అనంతరం ఎంపిడిఒకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు పలక రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు 3 నెలల నుంచి జీతాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణకు, సమగ్ర శిక్ష ఎస్‌పిడికి, ఇతర నాయకులకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులకు ఎన్ని వినతులు ఇచ్చిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలి చాలని జీతాలతో పెరిగిన ఖర్చులతో గత మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. అప్పులతో కుటుంబాన్ని పోషించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగి ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. తక్షణమే 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ప్రతినెలా 1వ తేదీని జీతాలు చెల్లించాలని, పిఆర్‌సి 2018 ప్రకారం 23 శాతం జీతాలు పెంపుదల చేయాలని, ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం అందరిని రెగ్యులర్ చేయాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలని, ఖాళీలను భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పి.సత్యనారాయణ, బి.సారా కుమారి, పి.సునీత, వై.నాగ లక్ష్మీకుమారి, వి.అనంతలక్ష్మి, ఎ.సుజాత, జి.చంద్రలేఖ, బి.రాంబాబు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి

దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఇలక్కియా

ప్రజాశక్తి - తొండంగి

మండలంలోని పంపా రిజర్వాయర్ దిగువ ఆయకట్టు గ్రామాలైన ఎ.కొత్తపల్లి, కృష్ణాపురం, పి.అగ్రహారం తదితర గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా సోమవారం పర్యటించారు. పంపా రిజర్వాయర్ నీటిమట్టం గరిష్ట స్థాయికి పెరగడంతో ఆదివారం ఒక గేటు ద్వారా అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో రిజర్వాయర్ దిగువన ఉన్న ఎ.కొత్తపల్లి, కృష్ణాపురం, పి.ఆగ్రహారం గ్రామాల్లోని వ్యవసాయ పంటల్లోకి నీరు ప్రవహించింది. ఈ నేపథ్యంలోనే జెసి ఇరిగేషన్ అధికారులతో కలిసి పంపా రిజర్వాయర్‌ను సందర్శించి ప్రస్తుత నీటి మట్టం, నిల్వ పరిమాణం, ఇన్ ఫ్లోస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి తొండంగి మండలంలో నీట మునిగిన గ్రామాల్లోని పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ తుపాను ప్రభావంతో ఎగువున కురిసిన వర్షాల వల్ల పంపా రిజర్వాయర్‌కు చేరిన వరద నీటి మట్టాన్ని సురక్షిత స్థాయికి నియంత్రించేందుకు ఆదివారం నుంచి ఒక గేటు ద్వారా దిగువకు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రిజర్వాయర్ నుంచి దిగువకు నీరు విడుదల చేసే క్రమంలో రైతులు వరి కోతలకు ఇబ్బందులు పడకుండా చూసేందుకు తగు పరిష్కార చర్యలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా దెబ్బతిన్న గేట్లకు త్వరితగతిన మరమ్మతులు నిర్వహించి నీటి లీకేజీని అరికట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, ఎఒ నరసింహ, హార్టికల్చర్ ఎఒ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎఇ కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వన సమారాధన

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం సామూహిక వన సమారాధన ఘనంగా జరిగింది. పవిత్ర కార్తీక మాసం, మాస శివరాత్రి, సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామస్తుల సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు కొండవీటి శివరామకృష్ణ, వేలూరి వెంకట కామేశ్వర శర్మ(కాశి బాబు), మర్ల ఫణి బాబు, కామేశ్వర శర్మ, కందికొండ వెంకట కృష్ణయ్య, కొలను రామకృష్ణయ్య తదితరులు పర్యవేక్షించారు.

సంక్షేమ పథకాలతోనే పేదల అభివద్ధి

ప్రజాశక్తి - కరప

సంక్షేమ పథకాలతోనే పేదల అభివద్ధి సాధ్యమని జడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పి.శ్రీలక్ష్మి సత్తిబాబు అన్నారు. సోమవారం వేళంగిలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ఇఒపిఆర్‌డి ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యదర్శి పి.శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతా ఈశ్వర రావు, వేళంగి సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్, గరగ జమీలు, జీలకర్ర దుర్గారావు, వార్డ్ సభ్యులు పబ్బు విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం వైసిపిని గెలిపించండి

సమావేశంలో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సంక్షేమం కోసం మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని వాలు తిమ్మాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన వైసిపి నీడ్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వారికి పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సభా కార్యక్రమానికి ముందు పార్టీ జెండాను, సంక్షేమ అభివద్ధి బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసానా సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, రాయి వెంకటేశ్వరరావు, బచ్చుల రాజు, కంచుమర్తి శ్రీనివాస్, బొరుసు దొరబాబు, పంచాయతీ కార్యదర్శి వరసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యానిమల్ హెల్త్ కార్డులు పంపిణీ

హెల్త్‌కార్డును అందిస్తున్న వీర రాఘవరావు

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంతాల్లో మేకలు, గొర్రెలు, పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ కార్డులను పశువుల పెంపకం దారులకు పంపిణీ చేశారు. మండలంలోని వడ్లమూరు గ్రామంలో సోమవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి కంటే.వీర రాఘవరావు చేతుల మీదుగా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత ప్రజలకు ఉపాధి రక్షణ కల్పిస్తున్న పశుపోషణనను ప్రోత్సహించేందుకు పశువుల ఆరోగ్య సంరక్షణ కార్డులు అవసరమన్నారు. జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ యానిమల్ హెల్త్ కార్డుల ద్వారా పశువులకు ఉచిత వైద్య సేవలు అందించబడతాయన్నారు. పంచాయితీ కార్యదర్శి వి.కళ పాల్గొన్నారు.

భీమేశ్వర ఆలయంలో భక్తుల కిటకిట

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కుమార రామ భీమేశ్వర ఆలయంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. స్వామివారికి చేపట్టే తొలిపూజ సయానికే భక్తులు తరలి రాగా స్వామివారి గర్భగుడి ప్రాంగణం కిటకిట లాడింది. ఆలయ పండితులు భీమేశ్వర స్వామికి, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేక రీతిలో అలంకరించారు. తదుపరి దర్శన కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు ఆలయ ధ్వజస్తంభం వద్ద, మారేడు వృక్షం వద్ద ఆలయ ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాలు, ప్రసాద వితరణ చేపట్టారు. పూజల్లో దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ విజయరాజు దంపతులు, కాకినాడ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ దంపతులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కార్తీక మాసం ముగింపు పూజల్లో భాగంగా 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు కోటి దీప అలంకరణ పూజలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ఉత్సవ అధికారి అల్లు వెంకట దుర్గా భవాని, ఇన్‌ఛార్జి ఆలయ అధికారి వెంకట సూర్య నారాయణలు తెలిపారు. 13వ తేదీ బుధవారం పోలి పాడ్యమి సందర్భంగా మధ్యాహ్నం నుంచి భీమేశ్వర స్వామికి వెండి జటాఝుట అలకరణ, అమ్మవారికి రజిత చీర అలంకరణ పూజలు నిర్వహించనున్నట్లు వారు చెప్పారు.

పూజలు చేస్తున్న డిప్యూటీ కమిషనర్ విజయరాజు దంపతులు

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 1032 of 2022
Between :
CANARA BANK, Nagamallithota Branch, Kakinada rep. by its Authorized Attorney
Jaleem Jeevanraj ...Plaintiff
and
DURGA KRUPA CHAYA KUMARI AND ANOTHER ...Defendants
To,
D1 : Druga Krupa Chaya Kumari, W/o. D.S.S. Sunder Singh, Aged 55 Years, R/o. D.No. 63-6-20, G-4, Kavitha Apartments, Narasanna Nagar, Kakinada, Kakinada District.
D2 : D.S.S. Sunder Singh, S/o. D. Krupanandam, Aged 55 Years, R/o. D.No. 65-13-3/2, Dwaraka Nagar, Kakinada, Kakinada District.
In the above matter the plaintiff filed the suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **20-12-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.
G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L, Advocates
KAKINADA. Cell: 9866191397

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో : కాకినాడ
I.A. No. 4986/2020
in A.S.S.R. No. 1529/2020
Between :
PANDIRI RAMU ...Petitioner / Appellant
and
N. SURYA RAO & OTHERS ...Respondents / Respondents
3rd Respondent :
Ganta Satyavathi
W/o. Venkanna Dora, Aged 32 Years, Housewife, D.No. 3-17R/6, Venkatapuram Village, Kirlampudi Mandal.
పై నెంబరు అప్పీలు / పిటీషన్లలో పిటీషనరు/Appellant దాఖలు చేసిన అప్పీలు వగైరా గ్రంధంలో నోటీసులు తీసుకొనకుండా 3వ రెస్పాండెంట్ కాలయాపన చేయుటచే శ్రీ కోర్టువారు ఉత్తర్వులమేరకు ఈ ప్రకటన జారీచేయడమైనది. 3వ రెస్పాండెంట్ **ది. 27-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షంలో తీర్మానించడమైనది.
అవసరాల నాగరాజు, B.Sc., B.L., అడ్వకేట్
డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్,
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.11-12-2023 సెల్: 99128 41155

IN THE COURT OF THE 3RD ADDL. DISTRICT JUDGE : KAKINADA
I.A. No. 463/2020
A.S.S.R. 1256/2020
Between :
SALADI TIRUPATHI VENAKTA SATYA SURYA PRAKASA RAO,
S/o. Veeraswamy, Hindu, Aged 58 Years, R/o. D.No. 76-4-32/4, Flat No. C2, Krishna Sai Apartments, Gandhipuram - 2, Rajahmundry. ...Petitioner / Appellant
and
SUNKARA PALLAM RAJU,
S/o. Veera Venkata Satyanarayana, Aged 38 Years, R/o. D.No. 17-1-46/1, Parlovapeta, Kakinada. ...Respondent / Plaintiff
పై నెంబరు పిటీషనులో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు / సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 20-12-2023వ** తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
M.R. SHARIEF
P. SATISH KUMAR
N. SATYANARAYANA
Advocates
#12-2-25, Dantuvari Street,
KAKINADA. Cell: 9948666679

IN THE COURT OF THE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE : TANUKU
O.S. 218 / 2022
Between :
Plaintiff : కొరకూటి రామదాసు
మరియు
Defendants : గన్ని శివరామకృష్ణ వగైరాలు
Plaintiff తరపున వేయించిన ప్రకటన
సదరు పై నెంబరు ప్రోనోటు దావాలో ప్రతివాది చనిపోయినందున 2 టు 4 ప్రతివాదులు అయిన **గన్ని అలియాస్ వాకలపూడి అనిత, భర్త. శివరామకృష్ణ,** లెక్చరర్, రెండంతస్తుల బిల్డింగు అప్‌స్టైర్ పోర్షన్, ఈ.టి.వి రాజు ఇంటి వెనుక వీధి, వెంకట నారాయణ నగర్, పాలంగి, ఉండ్రాజవరం మండలం, తూ.గో.జిల్లా. **3వ ప్రతివాది : గన్ని మోహిత్, తండ్రి. శివరామకృష్ణ,** మైనర్, **4వ ప్రతివాది : గన్ని బాబు, తండ్రి. శివరామకృష్ణ,** మైనర్, 3, 4 ప్రతివాదులు మైనర్ల గార్డియన్ తల్లి, **2వ ప్రతివాది : గన్ని అలియాస్ వాకలపూడి అనిత, భర్త. శివరామకృష్ణ,** లెక్చరర్, రెండతస్తుల బిల్డింగు అప్‌స్టైర్ పోర్షన్, ఈ.టి.వి రాజు ఇంటి వెనుక వీధి, వెంకట నారాయణ నగర్, పాలంగి, ఉండ్రాజవరం మండలం, తూ.గో.జిల్లా అనువారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు మీకు సమన్లు కట్టిననూ అమలు కానందుకు శ్రీ కోర్టువారి ఉత్తర్వుల పై ఈ ప్రకటన ద్వారాగా మీకు తెలియజేయునది - మీరు ది **24.01.2024** సం.రం తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-00 లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
కె.ఎస్. వెంకటేశ్వర్లు,
తణుకు అడ్వకేట్, తణుకు.
తేది.09.12.2023 ఫోన్ : 91333 01921

ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
EP 21/2021 - O.S. 258/2013
Between:
శ్రీ అమామ్ కోటేశ్వర రావు - DHR / వాది
Vs
1) శ్రీ ఉన్నమట్ల ఏసురత్నం (Died)
2) శ్రీమతి ఉన్నమట్ల సౌభాగ్యం (Died)
3) శ్రీ ఉన్నమట్ల రాహుల్
4) కుమారి ఉన్నమట్ల ప్రియ అశ్విని -JDRs / ప్రతివాదులు
పై నెంబరు **E.P.** గ్రంధములో **DHR** పిటీషన్ షెడ్యూల్ ఆస్థిని (ఇల్లు) వేలం వేయించి తన బాకీని ఇప్పించమని కోరుచూ **E.P.** దాఖలు చేసి యున్నారు. అందులో 3వ **JDR**కి కోర్టువారి ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికి సమన్లు అందుకొనియుండలేదు.
కావున **ది.06-12-2023వ** తేదీ కోర్టు వారి ఆదేశానుసారం ఈ ప్రకటన ద్వారా 3వ **JDR** కి సమన్లు పంపించడమైనది. కావున 3వ **JDR** స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ **ది.03-01-2024వ తేది ఉదయం 10.30 గం.లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలసిఉన్నది. అలా చేయని యెడల పై పిటీషను యొక్క పరిహారము మీ పరోక్షమున తీర్మానము చేయుదురని కోర్టు వారి ఆదేశానుసారం 3వ **JDR** కు తెలియజేయడమైనది.
ఇట్లు
S.V.V.సూర్య నారాయణ B.Sc., B.L.
అడ్వకేట్, ఉనకరమిల్లి,
ప్రదేశం : కొవ్వూరు నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా.
తేదీ : 12-12-2023 సెల్ : 94409 33563, 87905 27745

CHANGE OF NAME
My Old name is **ESWARI BAI GADDISETTI** and my Changed / New name is **VATTURI EESWARI.**
VATTURI EESWARI, W/o.Vatturi Srinivas Rao, D.No.3-254, Palangi, Undrajavaram Mandal - 534216, E.G.Dist., A.P.

ప్రకటన
మహారాజ శ్రీ కొవ్వూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 35/2022, EP 180/2015, O.S. 18/2011.
శ్రీమతి కొండేపాటి సుజాత, ...పిటిషనర్/ DHR
మరియు
1) శ్రీ షేక్ చాంద్ బాషా (Died),
2) షేక్ ఫాతిమా బేగం వగైరా, ...రెస్పాండెంట్స్/ Proposed LRs
To :
రెస్పాండెంట్స్ :
2) Shaik Phatima Begum, W/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
3) Shaik Dariya Saheb, S/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
4) Shaik Raiba Bashi, D/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
5) Shaik Rehana Sultana, D/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
పై నెంబరు EA సంగతులు తెలియజేయు నిమిత్తం 2 to 5 రెస్పాండెంట్స్ / Proposed LRs కు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 2 to 5 రెస్పాండెంట్స్ / Proposed LRs బుద్ధి పూర్వకముగా Avaid చేయుచున్న కారణంగా శ్రీకోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వార EA సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు గ్రంధములో మీకు ఏవైనా అభ్యంతరములు వున్న యెడల ది.30-12-2023 వ తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
వాయిదా 30-12-2023.
ఆత్కూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేట్, కొవ్వూరు
కొవ్వూరు తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్.
తేది.09-12-2023. సెల్ : 98498 47197.